# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిస్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్.9440064440

సర్క్యులర్ నెం.27 తేది. 05-03-2021

**డియర్ కామ్రేడ్స్,**

## హోలి పండుగ శుభాకాంక్షలతో...

ప్రస్తుతం బి.ఎస్.ఎన్.ఎల్.లో అనిశ్చిత పరిస్థితి కొనసాగుతోంది. వి.ఆర్.ఎస్. తర్వాత ఔట్ సోర్సింగ్ విధానం వచ్చింది. దాని వల్ల కంపెనీ అభివృద్ధి ఏమో గానీ, పనిచేస్తున్న ల్యాండ్ ఫోన్లు, బ్రాడ్ బ్యాండ్ కనెక్షనులు, ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షనులు రోజు రోజుకు తగ్గుతున్నాయి. ఇంతలో బిజినెస్ ఏరియా కాంసెప్ట్‌ను తెచ్చి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బిజినెస్ ఏరియా హెడ్ క్వార్టర్ల అనుబంధ ఎస్.ఎస్.ఎ.లకు చాలా దూరంలో వున్నవి. మన రాష్ట్రంలో మహబూబ్‌నగర్ నుండి సంగారెడ్డి వెళ్ళాలన్నా, ఖమ్మం నుండి నల్గొండ వెళ్లాలన్నా, ఆదిలాబాద్ నుండి నిజామాబాద్ రావాలంటే ఎంత సమయం మరియు ఖర్చు అవుతుందో మీకు తెలుసు. ముఖ్యంగా ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌లలో పనిచేస్తున్న, రిటైర్డ్ అయిన వారి ఉత్తర ప్రత్యుత్తరాలు తీసుకుపోవడానికి ఎవ్వరూ బాధ్యత వహించుట లేదు. ఇదేమంటే అక్కడ పనిచేస్తున్న అధికారులు మా వద్ద స్టాఫ్ లేరంటున్నారు. ఇప్పటికే ఉద్యోగుల సర్వీసు బుక్కులు బిజినెస్ ఏరియా హెడ్ క్వార్టర్స్‌కు పంపించినారు. ఇంకా రాను రాను సమస్య జటిలంగా మారే పరిస్థితి ఉన్నది. ముఖ్యంగా మెడికల్ విషయంలో అగమ్య గోచర పరిస్థితి నెలకొన్నది. జీతాలు నిర్ణీత సమయంలో రాకుండా వుండుట వలన పనిచేస్తున్న వారు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. వీటి పరిష్కారానికి నాగపూర్‌లో జరుగు సమావేశంలో చర్చించిన తరువాత కేంద్ర యూనియన్ చర్యలు తీసుకుంటుందని అనుకున్నాము. కానీ ఆ రాష్ట్రంలో కోవిడ్-19 కరోనా వలన సమావేశాన్ని వాయిదా వేశారు. అయినా కేంద్ర యూనియన్ ద్వారా సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ విపత్కర సమయంలో అన్ని పి.ఎస్.యు.లను ప్రవేట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. ఒక్కొక్కటి ప్రైవేటీకరణకు నెట్టుట చూస్తున్నాము. దానికి ఉదాహరణ విశాఖ ఉక్కు కర్మాగారం.

2. బి.ఎస్.ఎన్.ఎల్.లో 3వ పి.ఆర్.సి.పై మేనేజ్‌మెంట్ పెదవి విప్పుట లేదు. ఐ.డి.ఎ.ను ఆపుచేసిన తర్వాత ఎన్.ఎఫ్.టి.ఇ. సంబంధిత కేంద్ర మంత్రి గారికి, డి.ఒ.టి. గారికి మరియు సి.ఎం.డి. గార్లకు ఉత్తరం ద్వారా తెలియజేశారు. కోల్ మైన్స్‌లో పనిచేస్తున్న నాన్ ఎగ్జిక్యూటీలకు ఐ.డి.ఎ. ఇచ్చారు. అదే విధంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో ఉన్న నాన్ ఎగ్జిక్యూటీవ్‌లకు పే చేయాలని చెప్పాము. కానీ డి.పి.ఇ. ఇచ్చిన ఉత్తర్వులలో “నాన్ ఎగ్జిక్యూటీవ్” అనే పదం లేదని చెప్పుచున్నారు. ఎందుకంటే డి.పి.ఇ. ఉత్తర్వుల్లో “నాన్ యూనియన్‌నైజ్డ్ సూపర్ వైజర్స్” అని వున్నది. దీనిపై కొందరు కోర్టుకు వెళ్ళారు. కోర్టు కూడా మనకున్న అభిప్రాయంతో వున్నది. కానీ అది ఇంకా సమస్యగానే వున్నది. 2వ వి.ఆర్.ఎస్.పై కార్పోరేట్ అధికారులు మౌనంగా వుంటున్నారు. ప్రమోషన్ల గూర్చి పరీక్ష పెట్టడానికి మేనేజ్ మెంట్ కుంటి సాకులతో కాలం గడపుట దురదృష్టకరం.

పై సమస్యలు సాధించుటకు అందరం ఒక త్రాటిపై రావలసిన అవసరం ఎంతైనా వున్నది. 3 నెలల నుండి ఆందోళనలో వున్న రైతుల పరిస్థితి మీకందరికి తెలుసు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ప్రైవేట్ రంగానికి సహాయపడే

విధంగానే వుంటున్నాయి. ఫిబ్రవరి/ మార్చి 2020 నుండి కరోనా అన్నింటిని అతలాకుతలం చేసింది. తగ్గినట్లే తగ్గి తిరిగి కొన్ని రాష్ట్రాలలో విజృంభించింది. జాగ్రత్తగా వుండాలని విజ్ఞప్తి.

3. ఏప్రిల్ 2020లో మన రాష్ట్రం యొక్క 2వ వార్షిక సమావేశము జరుపాలనుకున్నాము. కానీ కరోనా కారణంగా వాయిదాపడింది. కావున ఇప్పుడు మన రాష్ట్ర వార్షిక సమావేశములు ఏపిల్ 7,8 తేదీలలో యాదగిరి గుట్టలో జరపాలని నిర్ణయించడమైనది గుర్తించాలి.

4. వి.ఆర్.ఎస్.లో వెళ్ళిన వారికి 4వ విడుత ఎక్స్‌గ్రేషియా ఈ నెల చివరిలోగా పే చేయగలమని కార్పోరేట్ అధికారులు చెబుతున్నారు. వేచి చూడాలి.

5. తేది. 11-02-2021న సర్కిల్ కార్యవర్గ సమావేశములు కా॥ టి. నరేందర్ గారి అధ్యక్షతన మన యూనియన్ ఆఫీసులో జరిగినవి. ఈ సమావేశాలకు అన్ని జిల్లాల కార్యదర్శులు, మరియు సర్కిల్ కార్యవర్గ సభ్యులు హాజరై అన్ని విషయాలపై చర్చించినారు. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తున్నది.

6. సర్కిల్ ఆఫీస్ కార్యవర్గ సమావేశము తేది. 08-02-2021 న జరిగినది. దానిలో కా॥ గీత గారు జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనారు అదే విధంగా ఆ తరువాత జరిగిన సమావేశంలో కా॥ హనుమంత రావు గారు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనారు.

7. సర్కిల్ కార్యవర్గం తర్వాత సంగారెడ్డి ఎస్.ఎస్.ఎ.లో రెండు బ్రాంచీలు ఏర్పాటు చేశారు. (1) సిద్దిపేట (2) సంగారెడ్డి. హైదరాబాద్ జిల్లాలో ముషిరాబాద్ బ్రాంచ్ ఏర్పాటు చేయుట జరిగినది. కావున జిల్లా కార్యదర్శులను కోరుట ఏమనగా, తమ తమ జిల్లాలలో బ్రాంచీలను ఏర్పాటు చేయగలరని విజ్ఞప్తి.

8. తెలంగాణ బి.ఎస్.ఎన్.ఎల్. సి.జి.ఎం. శ్రీ వి. సుందర్, ఐ.టి.ఎస్. గారు అడ్వైజర్‌గా వెళ్ళినారు. వారి స్థానంలో శ్రీ ఎస్. నరేందర్, ఐ.టి.ఎస్. నూతన సి.జి.ఎం.గా భాద్యతలు స్వీకరించినారు. శ్రీ రవిచంద్ర ఐ.టి.ఎస్. గారు హైదరాబాద్ జిల్లాకు పి.జి.ఎం.గా నియమితులైనారు. అదే విధంగా శ్రీ కొండయ్య ఐ.టి.ఎస్. గారు సంగారెడ్డి జిల్లా జి.ఎం.గా నియమించబడినారు. సర్కిల్ ఆఫీసులో పనిచేస్తున్న శ్రీ రాజారామ్ మోహన్ డి.జి.ఎం.(ఎ) గారు బదిలీపై అండమాన్ నికోబార్‌కు వెళ్ళినారు.

9. వి.ఆర్.ఎస్. తర్వాత క్వార్టర్స్‌లో వున్న వారి లైసెన్స్ ఫీజ్ ఎక్కువ చేయుటచే అన్ని క్వార్టర్లు ఖాళీలుగా వున్నవి. పై అధికారులతో చర్చించినా స్పందన లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లో 2004లో క్వార్టర్లకు దరఖాస్తు చేసుకున్న వారికి వారి అర్హత ప్రకారము ఇవ్వకుండా, ఆ పై క్వార్టర్లు అలాట్ చేశారు. దాన తర్వాత వారికి తెలియజేయలేదు. కానీ వి.ఆర్.ఎస్. తీసుకున్న తర్వాత (16,17 సంవత్సరాలు) వారి నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తామని నోటీసులు ఇచ్చారు. ఇది సరికాదని పై అధికారులకు తెలియజేసినాము. ఇది జరగడానికి ఔట్ సోర్సింగ్ వారి పుణ్యం అని తెలుస్తోంది. కావున వారందరికీ న్యాయం చేయాలని డైరెక్టర్ హెచ్.ఆర్. న్యూఢిల్లీ తో చర్చించడం జరిగినది.

**విప్లవాభివందనములతో...**

మీ విధేయుడు

**(ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి

ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**